**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది. 30.04.2018.**

# పదవీవిరమణ పొందిన పోలీస్ సిబ్బందికి ఆత్మీయ వీడ్కోలు

విధి నిర్వహణలో భాగంగా విజయవాడ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తూ సుదీర్ఘకాలం ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి, కర్తవ్య పాలనలో చిత్తశుద్ధి, అంకిత భావంతో పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు విశిష్ట సేవలందించి పదవీవిరమణ చేసిన ఆరుగురు పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి వీడ్కోళ్ళ అభినందన సభ ది.30.04.2018న నిర్వహించడం జరిగింది.

పోలీస్ కమిషనర్ కార్యాలయం నందు నిర్వహించిన అభినందన సభలో పదవీ విరమణ చేస్తున్న పోలీస్ సిబ్బందిని పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపియస్ గారు పూలమాలతో సన్మానించి, పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు సమర్ధవంతమైన సేవలు అందించినందుకు అభినందించి వారికి పెన్షన్ బెనిఫిట్స్ అందజేశారు.

<u>పదవీవిరమణ పొందిన వారి వివరాలు</u>

1) విజయవాడ సి.సి.ఎస్. లో విధులు నిర్వహిస్తున్న ఇన్‌స్పెక్టర్ శ్రీ మీర్ అహ్మద్ హుస్సేన్
2) పటమట పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్.ఐ. శ్రీ ఎల్.రాంబాబు
3) పోలీస్ కంట్రోల్ రూమ్ నందు విధులు నిర్వహిస్తున్న ఏ.ఎస్.ఐ.-791, శ్రీ ఎం.రంగారావు
4) సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్‌లో విధులు నిర్వహిస్తున్న ఏ.ఆర్.ఎస్.ఐ.-1335, శ్రీ హుస్సేన్ షరీఫ్
5) సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్‌లో విధులు నిర్వహిస్తున్న ఏ.ఆర్.ఎస్.ఐ.-887, శ్రీ కె.రహిమాన్
6) సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్‌లో విధులు నిర్వహిస్తున్న ఏ.ఆర్.ఎస్.ఐ.-1239, శ్రీ కె.రామచంద్రరావు

ఈ కార్యక్రమంలో విజయవాడ జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ టి.కాంతి రాణా ఐపిఎస్ గారు, అడ్మిన్ డిసిపి శ్రీ జె.బ్రహ్మారెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి శ్రీ ఎస్.రమేష్ బాబు, సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్ ఏసిపి శ్రీ కె.కోటేశ్వరావు, ఏఓ శ్రీ రాజాభాస్కర్ విజయవాడ పోలీస్ అసోషియేషన్ అధ్యక్షులు శ్రీ సోమయ్య మరియు అసోషియేషన్ సభ్యులు అలాగే పదవీవిరమణ చేసిన పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

-- xx --